# కాంగ్రెస్ పాలన ప్రజలకు ఎరుకే

- అర్బన్‌లో గెలిచేది బిగాల గణేశ్ గుప్తానే..
- కేసీఆర్ హయాంలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట
- మీడియాతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్, నవంబర్ 7(నమస్తే తెలంగాణ ప్రతినిధి) నిజామాబాద్ అర్బన్‌లో కాంగ్రెస్ అభ్యర్థి షబ్బీర్ అలీ అనేక మాటలు మాట్లాడారని, షాదీముబారక్ తప్పా మైనార్టీలకు చేసిందేమిటీ అని అంటున్నారని తెలంగాణ ప్రభుత్వం మైనార్టీలకు ఎంతో చేసిందని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. అధికారంలో ఉండి 50– 60 ఏండ్లలో కాంగ్రెస్ కేవలం 12 పాఠశాలలు ఏర్పాటు చేసి 6వేల మందిని చదివిస్తే, పదేండ్లలో 204 పాఠశాలలతో లక్షమంది మైనార్టీలకు విద్యను అందిస్తున్నది కేసీఆర్ అని చెప్పారు. మీకూ మాకు పోలిక లేదు.. పొంతన లేదు. నక్కకూ నాగలోగానికి ఉన్నంత తేడా ఉందంటూ వ్యాఖ్యానించారు. నిజామాబాద్‌లో మంగళవారం మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ కాంగ్రె స్, బీజేపీ తీరును ఎండగట్టారు. బీఆర్ఎస్‌కు కాంగ్రెస్‌కు భారీ తేడా ఉందని, పోల్చుకునేంత పనులేవీ కాంగ్రెస్ చేయలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంత పెద్ద ర్యాలీ తీసినా ఇప్పటికే నిజామాబాద్ ప్రాంత ప్రజలంతా కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని చూసి ఉన్నారని అన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక చేసిన అభివృద్ధి సైతం ప్రజల మదిలో ఉన్నదని చె ప్పారు. నిజామాబాద్ అర్బన్‌లో షబ్బీర్ అలీని కాదని, కాం గ్రెస్‌ను కాదని గణేశ్ గుప్తాను తప్పక ప్రజలంతా ఈ ఎన్నికల్లో గెలిపిస్తారని కవిత చెప్పారు. తెలంగాణకు వచ్చిన ప్రధా ని మోదీ అనేక అంశాలపై మాట్లాడారని గుర్తుచేశారు. బీజేపీ చెప్పే సబ్ కా సాత్... సబ్ కా వికాస్‌లో తెలంగాణ పేరు లేదన్నారు. తెలంగాణ ప్రస్తావన ఎక్కడా కనిపించదన్నారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుంచి ఐఐటీ, ఐఐఎం, కనీసం ఒక్కటైనా మెడికల్ కాలేజీ అయినా వచ్చేదని గుర్తుచేశారు. రాష్ట్రానికి రూపాయి అదనపు సాయం కూడా కేంద్రం నుంచి అందలేదని చెప్పారు. తెలంగాణలో సీఎం కేసీఆర్ చేస్తున్న మంచి పనులకు అడ్డంకి సృష్టించడం బీజేపీతోనే జరిగిందన్నారు. ఇదంతా తెలంగాణ ప్రజలంతా ఆలోచించాలని సూచించారు. ఎన్నికల్లో గెలిచేది లేదు.. సీఎం అయ్యేది లేదన్నారు.



## లక్కీడ్రా విజేత లింగి తండా వాసి

### రూ. 5.16 లక్షల బహుమతుల అందజేత

ఖలీల్‌వాడి, నవంబర్ 7 : జిల్లాలోని లింగి తండాకు చెందిన మహేందర్ నగరంలోని బజాజ్ ఏజెన్సీలో ఇటీవల ఎల్‌జీ ఫ్రిడ్జిని కొనుగోలు చేసి లక్కీడ్రా కూపన్ వేశారు. మంగళవారం తీసిన లక్కీడ్రాలో మహేందర్ గెలుపొందాడు. దీంతో బజాజ్ ఏజెన్సీ అధినేత రాజేశ్ బజాజ్.. మహేందర్‌కు ఫోన్ చేసి విషయాన్ని చెప్పారు. మహేందర్‌ను ఎల్‌జీ మేనేజర్ కోల శ్రీధర్, అసిస్టెంట్ బ్రాంచ్ మేనేజర్ విక్రమ్ అభినందించి, రూ.5 లక్షల 16 వేల విలువ చేసే టీవీ, వాషింగ్‌మిషన్‌తోపాటు ఇతర వస్తువులను అందజేశారు. ఎల్‌జీ కంపెనీకి చెందిన లక్కీడ్రాను దసరా, దీపావళి సందర్భంగా సెప్టెంబర్ 16 నుంచి నవంబర్ 12 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆలిండియా లక్కీడ్రాలో గెలుపొందిన వారికి ఆడి కారును అందజేయనున్నట్లు తెలిపారు.

# సీఎం సారథ్యంలో మరింత అభివృద్ధి

- కులవృత్తులను ఆదరించింది కేసీఆరే
- ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- బీఆర్ఎస్‌లో 1500 మంది చేరిక




సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

కామారెడ్డి, నవంబర్ 7: కులవృత్తులను ఆదరించి వారికి జీవనోపాధి కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్‌లో కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని డ్రైవర్స్ కాలనీ, అడ్లూర్, రామేశ్వరపల్లి, దేవునిపల్లితోపాటు మండలంలోని లింగాయిపల్లి, రాజంపేట, గర్గుల్, అన్నారం, మద్దికుంట, కంచర్ల, ఆరేపల్లి గ్రామాలకు చెందిన సుమారు 1500 మంది మంగళవారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విప్ గోవర్ధన్ మాట్లాడారు. రానున్న రోజుల్లో కామారెడ్డి నియోజకవర్గం సీఎం కేసీఆర్ సారథ్యంలో మరింతగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. సీఎం కేసీఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ బీఆర్ఎస్‌లో వందలాది మంది చేరడం సంతోషకరమన్నారు. నియోజకవర్గం నుంచి గెలిచిన తర్వాత మరిన్ని నిధులతో కామారెడ్డి అభివృద్ధి చెందుతుందని అన్నారు. కులమతాలకు అతీతంగా సీఎం కేసీఆర్‌కు మద్దతు పెరుగుతున్నదని తెలిపారు. ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడిలాగా పనిచేసి కేసీఆర్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలని సూచించారు. రాష్ట్రం రాక ముందు ఎలా ఉన్నాం.. తెలంగాణ వచ్చిన తర్వాత ఎంత అభివృద్ధి సాధించామనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని అన్నారు. గొల్లకురుమల అభ్యున్నతికి కేసీఆర్ విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. మత్స్యకారులకు చేపపిల్లలను ఉచితంగా పంపిణీ చేసి జీవనోపాధి కల్పించారని గుర్తుచేశారు. కామారెడ్డి జిల్లాగా ఏర్పడిన తర్వాత గణనీయమైన అభివృద్ధి సాధించిందని అన్నారు. కేసీఆర్ సారథ్యంలో అన్నివర్గాల వారికి న్యాయం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కేసీఆర్‌కు మద్దతుగా గొల్ల,కురుమల సామాజిక వర్గాలు ఏకగ్రీవ తీర్మానాలు చేయడం సంతోషంగా ఉన్నదని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మామిండ్ల అంజయ్య, నిమ్మ మోహన్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోపీగౌడ్, వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేశ్, దోమకొండ జడ్పీటీసీ తిర్మల్‌గౌడ్, రామారెడ్డి ఎంపీపీ దశరథ్ రెడ్డి, నల్లవెల్లి అశోక్, లక్ష్మీపతి యాదవ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల ప్రజలు




